TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 115 | గురువారం 19-12-2024 | పేజీలు : 5 | వెల :4/-


## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954


# అదానీ-మోడీ సంబంధం.. దెబ్బతీస్తున్న దేశం ప్రతిష్ట..

- సీఎం రేవంత్
- చలో రాజ్‌భవన్ కార్యక్రమం
- రోడ్డు పై బైఠాయించిన కాంగ్రెస్ నేతలు
- బీఆర్ఎస్‌పై మండిపాటు

హైదరాబాద్ : అదానీ-మోడీ సంబంధం దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అదానీ వ్యాపారాలు, మోడీ ప్రభుత్వం మీద కాంగ్రెస్ పార్టీ పెద్ద స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్డు నుంచి కాలినడకన రాజ్ భవన్ వద్దకు కాంగ్రెస్ నేతలు చేరుకున్నారు.



**రోడ్డు పై బైఠాయింపు...**

ఈ క్రమంలో రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ నేతలు.. అదానీ, మణిపూర్ ఘటనలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పార్లమెంట్‌లో ఈ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్ భవన్ ముట్టడికి వెళ్తున్న తమను హైదరాబాద్ పోలీసులు కూతవేటు దూరంలో అడ్డుకున్నారని.. ఈ క్రమంలోనే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్నామని సీఎం చెప్పారు. ప్రభుత్వంలో ఉండి తాము చేస్తున్న ఈ నిరసన కొంత మందికి నచ్చొచ్చు, నచ్చకపోవచ్చని అన్నారు. అలాగే పార్లమెంట్‌లో అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని, అలా చేస్తూ అదానీ కచ్చితంగా జైలుకు వెళ్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదానీ వ్యవహారంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, సభలో అదానీ అంశంపై తీర్మానం చేసి పార్లమెంటుకు పంపుదామన్నారు.

**లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి సృష్టించారు...**

అదానీ-మోడీ సంబంధం దేశపరంగా ప్రతిష్టను దెబ్బతీస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ దేశంలో వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితిని మోడీ-అదానీ సృష్టించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అదానీ అవకతవకలపై జాతీయ పర్యవేక్షణ కమిటీ (జేపీసీ) ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. అదానీ విషయంలో ప్రధాని మోడీ కనీసం మాట్లాడటానికి కూడా


మిగతా 2లో



## జమిలి ఎన్నికలకు జెపిసిలో ప్రియాంక గాంధీ?

న్యూఢిల్లీ: లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలరు ప్రతిపాదిస్తున్న రెండు బిల్లులను పరిశీలించనున్న పార్లమెంటరీ కమిటీలో ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారి కాంగ్రెస్ ప్రతినిధులుగా ఉండనున్నారని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) నుంచి కల్యాణ్ బెనర్జీ, డిఎంకె నుంచి పి విల్సన్ కమిటీలో ఉండవచ్చునని ఆ వర్గాలు సూచించాయి. పార్లమెంట్

మిగతా 2లో



## భూభారతి బిల్లును సభలో ప్రవేశపెట్టిన పొంగులేటి

హైదరాబాద్: ధరణితో ఎన్నో సమస్యలు తలెత్తాయని, రెవెన్యూ అధికారుల దగ్గర పరిష్కారం కావలసినవి కూడా కోర్టులకు చేరాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూయజమానికి తెలియకుండానే భూమి చేయి దాటిపోయిందని, పేదల ఆవేదన చెప్పుకోవడానికి కూడా మార్గం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం

మిగతా 2లో



## అంబేద్కర్‌పై అవమానాలను కాంగ్రెస్ అసత్యాలు దాచలేవు

**- ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ: కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌ను అవమానించారన్న కాంగ్రెస్ ఆరోపణ నుంచి మంత్రిని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం గట్టిగా సమర్థించారు. రాజ్యాంగ నిర్మాతను 'కించపరచిన కాంగ్రెస్ నల్ల చరిత్ర'ను హెూమ్ శాఖ మంత్రి వాస్తవానికి బహిర్గతం చేశారని, అందుకు ప్రధాన ప్రతిపక్షం 'దిగ్భ్రమ చెందింది' అని మోడీ ఉద్ఘాటించారు. 'ఆయన చెప్పిన వాస్తవాలకు వారు స్పష్టంగా కంగు తిన్నారు, దిగ్భ్రమ చెందారు. అందుకే వారు ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారు, వారికి విచారకరం ఏమిటంటే ప్రజలకు నిజం తెలుసు' అని మోడీ 'ఎక్స్'లో వరుస పోస్టలలో పేర్కొన్నారు. అంబేద్కర్‌కు సంబంధించి ఆయనపై తన ప్రభుత్వానికి గౌరవం పరిపూర్ణమైనదని ప్రధాని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పై మోడీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూ, 'ఆ పార్టీ, దాని 'కుళ్లిపోయిన వ్యవస్థ' తమ 'దురుద్దేశపూర్వక అసత్యాలు' అనేక సంవత్సరాల పాటు సాగిన తమ దుష్కృత్యాలను, ముఖ్యంగా అంబేద్కర్ పట్ల వారి అవమానాలను కప్పిపుచ్చగలవని భావిస్తుంటే వారు బాగా పొరబడ్డారన్నమాటే అని అన్నారు.
నెహ్రూ గాంధీ కుటుంబాన్ని అన్యాపదేశంగా ప్రస్తావిస్తూ ఒక వంశం నాయకత్వంలో ఒక పార్టీ పదే పదే అంబేద్కర్ వారసత్వ సంపదను తోసిరాజనడానికి, ఎస్‌సి/ ఎస్‌టి వర్గాలను కించపరచడానికి నానా ఎత్తుగడలు వేయడాన్ని దేశ ప్రజలు తిలకగించారని ఆయన తెలిపారు. అంబేద్కర్ పట్ల కాంగ్రెస్ పాపాల్లో ఎన్నికల్లో ఒకసారి కాదు రెండు సార్లు ఓడించడం కూడా ఉందని, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం చేశారని, ఆయన ఓటమిని ప్రతిష్ఠాకర అంశంగా మార్చారని, ఆయనకు భారత రత్న నిరాకరించారని, ఆయన చిత్రపటానికి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో గౌరవప్రద స్థానం ఇవ్వలేదని ప్రధాని వివరించారు. 'కాంగ్రెస్ తాము కోరుకున్న విధంగా ఎన్ని ప్రయత్నాలైనా చేయవచ్చు కానీ తమ హయాంలలోనే ఎస్‌సి/ ఎస్‌టి వర్గాలపై హీనమైన మారణకాండలు సంభవించాయన్నది వారు కాదనజాలరు. ఏళ్ల తరబడి వారు

మిగతా 2లో



## జల్ జీవన్ మిషన్‌కు నిధులు ఇవ్వండి

**- పవన్ కల్యాణ్**

- జల్ జీవన్ మిషన్‌లో గత వైసీపీ ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసింది: పవన్ కల్యాణ్
- విజయవాడలో జల్ జీవన్ మిషన్ పై వర్క్‌షాప్
- జల్ జీవన్ మిషన్‌ను బలోపేతం చేస్తామన్న పవన్
- ప్రతి ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందించడమే మిషన్ లక్ష్యమని వ్యాఖ్య

2

## పశు సంవర్ధక శాఖలో పోస్టుల భర్తీకి చర్యలు.. మంత్రి అచ్చెన్నాయుడు

- 297 పోస్టులకు త్వరలో నోటిఫికేషన్
- కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రాయితీ రుణాలు
- ఏపీ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని పశు సంవర్ధక శాఖలో 297 పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం ఏపీ సచివాలయంలో పశు సంవర్ధక, మత్స్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు.

**వడ్డీ రాయితీతో రుణాలు..**

పశు కిసాన్ క్రెడిట్ కార్డులపై మూడు శాతం వడ్డీ రాయితీతో రూ. 2 లక్షల వరకు రుణాలను ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఏపీలో తీర ప్రాంత అభివృద్ధికి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీలతో ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆగిపోయిన మత్స్యకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ అనుసంధానంతో పశువుల షెడ్ల నిర్మాణం, గడ్డి పెంపకం మరింత ఎక్కువ మంది లబ్ధిదారులకు అందించేందుకు నివేదిక పంపాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

## అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సరికాదు: షర్మిల




2లో

- జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదన్న షర్మిల
- బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావాలనుకుంటున్నారని విమర్శ
- లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకి బెడిసికొట్టిందని వ్యాఖ్య

## అమిత్ షాపై టిఎంసి హక్కుల నోటీస్



న్యూఢిల్లీ: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు గాను మంత్రిపై తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) రాజ్యసభ నేత డెరెక్ ఓబ్రియన్ బుధవారం సభా హక్కుల నోటీస్ ఇచ్చారని ఒక ప్రతినిధి తెలినారు. రాజ్యసభ కార్యకలాపాల ప్రవర్తన నిబంధనావళిలోని 187 నిబంధన కింద నోటీస్ దాఖలు చేసినట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా ఒక చర్చకు తన సమాధానంలో హెూమ్ శాఖ మంత్రి మంగళవారం ఎగువ సభలో చేసిన ప్రకటనను కూడా నోటీస్ ఉటంకించింది. అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించడం

మిగతా 2లో

## నియోజకవర్గంలో మూడు మండలాలు ఏర్పాటు చేయండి

### శాసన సభలో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**ముధోల్ నియోజకవర్గంలో కొత్తగా మూడు మండలాలు ఏర్పాటు చేయాలని శాసనసభలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడారు. బేల్ తరోడ, పల్సి, మాలేగాం లను మండలాలుగా ప్రకటించాలన్నారు. 30 మండలాలను ఏర్పాటు చేస్తున్నట్లు జారీ చేసిన జీవోలో తమ నూతన మండలాల పేర్లు లేవని, తక్షణమే జాబితాలో చేర్చి కొత్త మండలాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేల విన్నపాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**శేర్లింగంపల్లి (మనవెలుగు) డిసెంబర్ 18 :**శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్ భాగ్ అమీర్‌లో నివాసం ఉంటున్న మధు గౌడ్, ఎస్/ఓ సర్వయ్య గౌడ్ (40) ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని శ్రీకర్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. వారు కోలుకున్న తర్వాత కూకట్‌పల్లిలోని నా కార్యాలయంలో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 52,500 రూపాయలు మంజూరు చేశారు. ఆ చెక్కును శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ నా కార్యాలయంలో మధుగౌడ్ భార్య సంగీతకి అందజేశారు. ఈ సందర్భంగా సంగీత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ కి జగదీశ్వర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పాన్ ఇండియా మూవి పుష్ప 2 సింగర్ దాస లక్ష్మికి సన్మానం

### దాస లక్ష్మికి పుష్ప 2 సింగర్ గా గుర్తింపు

### పాటలు పాడిన కవయిత్రికి అభినందన

### నిర్మల్ జిల్లా ప్రముఖ కళాకారిణికి

### వెన్నెల డ్యాన్స్ అకాడమీ ద్వారా సన్మానం

### కళలు మానసిక ఆనందాన్ని పంచేవి, పల్లెలకు పరువు తెస్తాయి



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**కలం స్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ 2024 సంవత్సరానికి బెస్ట్ ఆఫ్ ద ఇయర్ అవార్డులను హైదరాబాద్ లోని భారత వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్, కూకట్పల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నుండి ప్రముఖ వ్యక్తులకు అవార్డులు అందజేయడమే కాకుండా, వారి ప్రతిభను సార్వత్రికంగా గుర్తించి, ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా చేసారు. ఈ అవార్డులు గానీ, నాటక రంగం గానీ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో కృషి చేసిన వారు సాధించారు. అవార్డు అందుకున్న వారు కొంతమంది స్వర స్నేహం ప్రొఫెషనల్ సింగర్స్ నాగరాజు, శ్రీకాంత్, తోట గంగాధర్, ఖానాపూర్ నుండి కూరగాయల రాధిక, నాట్య రంగం నుండి చిన్నారి ప్రణవ శ్రీ, మరియు కళా రంగంలో నిష్టా ప్రదర్శించిన కలం స్నేహం కో-అడ్మిన్ దేవిప్రియ, జి. రమాదేవి వంటి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కళ, సంస్కృతి మరియు సామాజిక సేవల్లో ప్రతిభ కనబర్చినవారిని గౌరవించి, వారికి మరింత మంచి చేసే ప్రేరణను అందిస్తుంది.

## రోడ్డున పడ్డ కుటుంబానికి మా అమ్మ నాన్న ఫౌండేషన్ చేయూత



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్18 :** లోకేశ్వరం మండలం బిలోలి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు మొత్తం కాలిపోయి..కట్టుకునే బట్టలు..బియ్యం పప్పులు అల్యూమినియం వస్తువులు బీరువాలో ఉన్న డబ్బులు మొత్తం..కాలిపోయిన గడ్ చంద బుర్ల సాయన్న (బాగ పుర్) కుటుంబానికి మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం పప్పులు నూనె. నిత్యవసర వస్తువుల మరియు కప్పుకోవడానికి దుప్పట్లు..కట్టుకోవడానికి బట్టలు చైర్మన్ యం ఆంజనేయులు అందజేయడం జరిగింది. మేము బిలోలి గ్రామానికి వెళ్లి మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇల్లు కాలిపోయిన సాయన్న కుటుంబానికి సహాయం చేయడం గమనించిన అక్కడి శ్రీరామ యూత్ బిలోలి గ్రామం వాళ్లు సాయన్న కుటుంబానికి 5000 రూపాయలు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది వారికి ప్రత్యేక ధన్యవాదములు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు మాజీ సర్పంచ్ ముత్తన్న వీడిసి అధ్యక్షులు శ్రీనివాసరావు గారు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రావు,ప్రభాకర్ రావు భోజన్న,జలంధర్ గంగన్న, తదితరులు పాల్గొన్నారు

# స్వశక్తితోనే క్రీడలలో రాణించాలి

- క్రీడలతో పూర్తి ఆరోగ్యం
- ప్రతి ఒక్కరూ గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్థాయి క్రీడల నుండి జాతీయస్థాయి క్రీడల వరకు ఎదగాలని, స్వశక్తితోనే క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా క్రీడల అధికారి తుల రవితో కలిసి సీఎం కప్ - 2024 జిల్లా స్థాయి క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కలెక్టర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో రాణించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి డబ్బే ప్రధానం కాదని ఆరోగ్యం ముఖ్యమని, క్రీడా నైపుణ్యం స్వంత శక్తితో వస్తుందని అన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి క్రీడలలో రాణించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా యంత్రాంగం మంచి గుర్తింపునిస్తుందని తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ, హ్యాండ్ బాల్, అథ్లె%శీ%టిక్, యోగ , కిక్ బాక్సింగ్ క్రీడల్లో పాల్గొంటున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్రీడాకారుల కోసం ఎంత ఖర్చయినా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, క్రీడాకారులు పదిమందికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్ర స్థాయి కి



వెళ్లలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ క్రీడాల వల్ల దేహదారుఢ్యం, క్రమశిక్షణ ఏర్పడుతుందను, ఈ క్రీడాలు అందరు ఉత్సాహంగా పాల్గొన్నరని, క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్ల కుంగి పోకుండా గెలుపు కై ముందుకు సాగాలన్నారు.సీఎం కప్ మన జిల్లా కి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్, ఎంపీ డి ఓ లు, పి టి లు, 9 మండలాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



### మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ అన్నారు మంగళవారం ముధోల్ మండలంలోని విటోలి గ్రామానికి చెందిన కాలేవార్ సాగర్ బాయ్ కుమారుడు ఆరు నెలల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు. ఆసుపత్రి బిల్లు ఎక్కువ కావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని వెల్లడించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందే విధంగా ప్రభుత్వం చూస్తుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్, స్థానిక నాయకులు దిగంబర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు మార్పు.. ఇక ఐదేళ్లకు ఒకసారి చేంజ్...?

**హైదరాబాద్ ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లు ప్రస్తుత ఎన్నికల్లో చేంజ్ కానున్నాయి. రిజర్వేషన్లు వరుసగా రెండు సార్లు కాకుండా ఒకే సారి ఉండే విధంగా పంచాయతీరాజ్చట్టం 2018 లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారు సైతం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో మూడు గంటల పాటు జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది.

**ప్రతి సారీ రిజర్వేషన్లు మార్పు.....**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఒక సారి రిజర్వేషన్ ఖరారు అది పదేండ్ల పాటు (రెండు టర్ములు) కొనసాగేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని ఒక టర్మ్‌కు కుదించింది. దీని ప్రకారం ప్రతి ఐదేండ్లకోసారీ రిజర్వేషన్లు మారనున్నాయి. రిజర్వేషన్‌ను ఒక సారరే (ఒక టర్మ్) అమలు చేయాలని వినతులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు చట్టానికి ప్రతిపాదించిన సవరణలకు కేబినేట్‌ఆమోదం తెలిపింది. చట్ట సవరణతో గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్‌లకు సంబంధించిన అన్ని రిజర్వేషన్లు మారనున్నాయి.

**ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా పోటీ...**

ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి వరకు అనుమతి లేదు. దీంతో ముగ్గురు, అంత కన్నా ఎక్కువగా పిల్లలున్న వారు పోటీ చేసేందుకు అనర్హులుగా ఉండేవారు. అలాంటి వారికి సైతం ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని కొంత కాలంగా వినతులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చట్టానికి ప్రభుత్వం సవరణలు చేసింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చు.

**ప్రతి మండలానికీ కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు...**

ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండేలా ప్రభుత్వం చట్టానికి సవరణలు తీసుకొచ్చింది. ఈ నిర్ణయం ద్వారా తక్కువ జనాభా ఉన్న గ్రామీణ మండలాల్లోనూ కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండనున్నారు. ఎంపీపీ ఎన్నిక సమయంలో ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం




ఈ నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల్లో ఓటరు జాబితాలో ఓటరు చేరడానికి అర్హత తేదీని సైతం మార్చారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతి ఏడాదికి ఒకసారి అవకాశం కల్పించేది. కానీ తాజాగా ఏప్రిల్, జూలై, అక్టోబరు ఒకటో తేదీని (ఏడాదిలో మూడు సార్లు) అర్హత తేదీగా మార్చారు. కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా చట్టంలో మార్పులు చేశారు.

**సర్పంచ్‌లను తొలగించేందుకు కలెక్టర్లకు మరిన్ని పవర్స్..**


సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను తొలగించే విషయంలో కలెక్టర్‌లకు మరిన్ని అధికారాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. దీనితో పాటుగా అనర్హత వేటు వేసే విషయంలోనూ చట్ట సవరణ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు, ఈవీఎంలు, బ్యాలెట్బ్యాక్సుల వినియోగం విషయంలోనూ చట్ట సవరణకు ఆమోదం తెలిపారు. వీటితో పాటుగా అసెంబ్లీలో ఆమోదించనున్న పలు బిల్లులకూ కేబినెట్ ఆమోదం తెలపనున్నది. ఓఆర్ఆర్లోపలి 51 గ్రామ పంచాయతీలను దగ్గర్లోని మున్సిపాలిటిల్లో వీలినం చేయడం, హైడ్రా చట్టానికి సైతం కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# లగచర్ల రైతులకు అండగా ఉంటాం

### వారిపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

### భైంసాలో బి ఆర్ ఎస్ నాయకుల నిరసన

**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**తమ భూముల విషయంలో ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపట్టిన లగచర్ల రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు డా. కిరణ్ కొమ్రేవార్ పేర్కొన్నారు. వారిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం భైంసాలో నిరసన చేపట్టారు. స్థానిక బస్టాండ్ ఎదుట గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతులపై అక్రమంగా కేసులు నమోదు చేయించిందన్నారు. అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నించే వారి గొంతు నొక్కే రీతిలో నిర్బంధకాండా కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. లగచర్ల రైతులు అకారణంగా నెల రోజులుగా జైలు జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జైలులో అనారోగ్యంతో అస్వస్థతకు గురైన ఓ గిరిజన రైతును చికిత్స కోసం బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం ప్రభుత్వ దురాహంకార దమనకాండా విమర్శించారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు విలాస్



గాదేవార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**మండల కేంద్రమైన ముధోల్లో ని పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఇటీవలే బాధ్యతలను చేపట్టిన ఎస్సై సంజీవ్ కుమార్ ను ముధోల్ హిందూ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని, ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయ పరంగా కృషి చేయాలని, అదేవిదంగా ముధోల్ లో నీ పలు సమస్యలను ఎస్సై దృష్టికి తీసుకెల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, ఉపాధ్యక్షులు తాటివర్ రమేష్, కోరి పోతన్న, భాస్కరోళ్ల లవణ్, జంబూల సాయి ప్రసాద్, కోలేకర్ శంకర్, వెంకటాపూర్ రవీందర్, నిష్కాంత్, రాజేశ్వర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదానీ, ప్రధాని బంధం దేశం మొత్తానికి తెలుసు

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 18 :** దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా గౌతమ్ అదాని ఆర్థిక అవకతవకలు, అవినీతి ఆరోపణలు మరియు మణిపూర్ లో అల్లర్లపై మోడీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమం లో భాగంగా నెక్లెస్ రోడ్లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి రాజ్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అవినీతి ద్వారా దేశ ఆతులన్నీ ఆదానీ కొల్లగొట్టారని, ఆయనను వెంటనే అరెస్టు చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయని, కానీ, భారత్ లో అరెస్ట్ కాదని ఆయనపై విచారణ జరగదని ఎందుకంటే ఆయన్ని మోడీ కాపాడుతున్నాడని అన్నారు. ఆదానీపై అమెరికా లో కేసులు నమోదైతే ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఆయన మౌనం వీడకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. 75 ఏళ్ళ పాటు కష్టపడి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్టను పెంచిందని అన్నారు. కానీ ఆదానీ ప్రధాని ఇద్దరూ కలిసి దేశం పరువు తీశారని మండిపడ్డారు. వ్యాపారం చేసేందుకు ఆదానీ లంచాలు ఇచ్చారని అమెరికా సంస్థలు తేల్చాయని చెప్పారు. అసలు ఆదానీని కాపాడడానికి ఎవరు ప్రయత్నిస్తున్నారో ముందు ఆ విషయం తేలాలని అన్నారు. అదానీ గ్రూప్ కంపెనీల కార్యకలాపాలు, విదేశాల్లో పెట్టుబడులపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జెపీసీ) తో విచారణ జరిపించాలని, పారిశ్రామిక రంగంలో ఇలాంటి అనైతిక బంధాలకు, విధానాలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకమన్నారు. పీఎం మోదీ, అదానీ బంధం దేశం మొత్తానికి తెలుసని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ అల్లం అప్పయ్యకు వీడ్కోలు సన్మాన మహోత్సవం




**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 18 :**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో బదిలీపై వెళ్లిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వీడ్కోలు సన్మాన మహోత్సవ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ములుగు జిల్లా లో ఒక సాధారణ గిరిజన బిడ్డగా జన్మించి ఉన్నత చదువులు చదివి ములుగు జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా దాదాపు 8 సంవత్సరాలు పనిచేసే ములుగు జిల్లాలో నీ మారుమూల గ్రామాలను మరియు వాగులు వంకలు దాటి అడవిలో మరియు గుట్ట ప్రాంతంలో నివసించుచున్న గిరిజనులు మరియు గుత్తి కోయాలకు వైద్య సదుపా యాలు అందించడమే గాక అక్కడివారికి ఆహార అలవాట్లు మరియు ప్రభుత్వ వైద్య సేవల పట్ల అవగాహన కల్పించి గిరిజన ప్రజలు, ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులు రాష్ట్ర స్థాయి మంత్రివర్యుల ఇతర రాష్ట్ర గవర్నర్ చేత అభినందనలు అందుకున్న అప్పయ్య వైద్య సేవలు, ములుగు జిల్లాకే కాక ఇతర జిల్లాల అధికారులకు ఆదర్శవంతుడిగా ఎదిగినాడని ప్రస్తుత జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మరియు ఇతర వ్యక్తులు కొనియాడి, గజమాలతో ఘనంగా సన్మానించారు.బదిలీపై వెళ్లిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ బాధ్యత ఇష్టంతో చేసినట్లయితే , ఆ శాఖ కు వన్నె తేవడమే కాక వ్యక్తిగ తంగా కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతాడని వ్యక్తపరి చారు.వైద్య ఆరోగ్యశాఖలో ఆశ కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి సమన్వయంతో అందరినీ కలుపుకుపోయే గుణశీలుడని , కంటైనర్ ఆరోగ్య ఉప కేంద్రాల ఏర్పాటుకు కృషి చేశాడని ప్రతి ప్రోగ్రాంకు, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారుచేసి కార్య నిర్వహణలో శక్తి వంచన లేకుండా పనిచేశాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ చంద్రకాంత్ ఆఫీస్ సూపరిండెంట్, ఇన్చార్జి డెమో సంపత్ ఏ.మో ఓ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపద రావు ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ గణేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బీఎస్కే టీం డాక్టర్స్ మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆఫీస్ డి ఈ ఓ కిరణ్ సతీష్ అనిల్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రార్థన మందిరాలలో సీసీటీవీలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి

## బాలానగర్ సీఐ నర్సింహా రాజు



**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 18 :** నేరాల నియంత్రణలో సీసీటీవీలు కీలకంగా వ్యవహరిస్తాయని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని 120 డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బాలానగర్ పరధిలోని 14 చర్చ్ పాస్టర్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సమాజ భద్రతలో భాగంగా ప్రతి చర్చ్ వారు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు, అల్లర్లు, గొడవలు ఇతర నేరాలు సులువుగా నియంత్రించ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని చర్చ్ ప్రతినిధులు ముందుకు రావాలని, విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీస్ ప్రధానకార్యదర్శి ఎన్.వి. రత్నం, బాలానగర్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు స్వామి, పాస్టర్లు బి. శాంసన్, ఓఎంకే రాజు, జెర్రమయ్య, కె. ప్రసాద్, కె. రాజు, కృప రావు, సుందర్, సందీప్, అలెక్స్, జయప్రసాద్, ఏం రాజు, విజయరాజు, వై.జి. కిషోర్ ఇతరులు పాల్గొన్నారు.

# పావని శ్రీలత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 18 :** శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ హస్తకళా మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా జ్యూట్ ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి. జ్యూట్ బ్యాగులు , జ్యూట్ బొమ్మలు, ఆర్టిఫిషల్ జెవెల్లరీ, వెదురు బుట్టలు, అద్దకం చీరలు, హ్యాండ్ ఎంబ్రాయడరీ బ్యాగులు,చీరలు,కలంకారీ , వేంకటగిరి, గద్వాల్, బంధాని , తస్సార్,చద్దర్లు , మంగళగిరి,చేనేత చీరలు మొదలైన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. తాడేపల్లి సుబ్బలక్ష్మి తన శిష్య బృందం చే సంగీత స్వరాంజలి అందించారు. పావని శ్రీలత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఆనంద నర్తన గణపతిమ్, తీరు జవరాల,మీనాక్షిశంకర శ్రీగిరి, సూర్యాష్టకం, ఆలోకయే, శివ పంచాక్షరీ స్తోత్రం, దశావతారం మొదలైన అంశాలను ప్రవల్లికా, ఐశ్వర్యా, మహిత, అనుపమ, కోమలి, బాల హర్షిని. సిరి, శ్రీయ వర్ధిని లు నర్తించారు.

# తప్పిపోయిన బాలుని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**గొల్లపెల్లి ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న దొంగ మల్లన్న జాతరలో వెల్గటూరు మండలంకు చెందిన శ్రీయాన్స్ తప్పిపోగా అతనిని గుర్తించిన పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించా రు.ఈ సందర్భంగా అబ్బాయి తల్లిదండ్రులు గొల్లపల్లి ఎస్ఐ సతీష్ మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రైనేజ్ సమస్యలను వెంటనే పూర్తీ చేయాలి



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**భైంసా పట్టణం లోని తన నివాసంలో కసార గ్రామస్తులు తమ సమస్యల గురించి శ్రీ భోస్లే నారాయణ్ రావు పటేల్ కి విన్నవించారు. కుబీర్ మండలం లోని కసర గ్రామస్తులు దాదాపు ఇరవై మంది తమ గ్రామంలో రోడ్డు డ్రైనేజీ మరియు రేషన్ కార్డు పింఛను తదితర సమస్యల గురించి శ్రీ బోస్లే నారాయణరావు పటేల్ కి తెలియపరిచారు.మీ గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను కచ్చితంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేపించి మీ సమస్యలను గత ప్రభుత్వం పది సంవత్సరాలు మీ గ్రామానికి ఏం చేయలేదని నాకు అర్థం అవుతుంది కావున ఈ నాలుగేళ్లలో కచ్చితంగా మీ గ్రామాలలో రోడ్ల సమస్య డ్రైనేజీ సమస్య తదితర సమస్యలను కచ్చితంగా పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నాను కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భోజరాం పటేల్ మాజీ కో ఆప్షన్ గోవింద్ మరియు శివాజీ మరియు తదితర నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు గ్రామస్తులు సహకరించాలి

## పంచాయితీ కార్యదర్శి.దూలం. రఘు.



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 18 :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంద్రమ్మ సర్వే కొనసాగుతుంది. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శి దూలం. రఘు కారోబార్ కిషన్ సర్వేను నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ఎనిమిదో వార్డ్ సర్వే చేస్తున్నారు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు తప్పులు లేకుండా వివరాలు సేకరిస్తున్నారు సర్వర్ ప్రాబ్లం వలన డాటా ఎంటర్ చేయడం లేట్ అవుతుందని అన్నారు

# కోస్గిలోని అమ్మ హాస్పిటల్ లో దారుణం




**నారాయణ పేట ప్రదినిధి ( మనవెలుగు ) డిసెంబర్ 18:**నారాయణ పేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలకేంద్రంలో గల అమ్మ హాస్పిటల్ లొ తీవ్ర విషాదం నెలకొంది,మండలం లోని ఓ గ్రామానికి సంబందించిన తండా కు చెందిన ఆరు నెలల పాపాయి జ్వరం వచ్చింది, కుటుంబ సభ్యులు వెంటనే మండలకేంద్రం లొ ఓ ప్రైవేట్ ఆసుపత్రి అమ్మ హాస్పిటల్ కు తీసుకెళ్లారు, సిబ్బంది అడ్మిన్ చేసుకుని ఓ సిరంజి కాలం తీరిన ఓ సూది మందు ఇచ్చి గ్లూకోస్ బాటిల్ గోడకు తగిలేసి పాపాయి బాగానే వుంది త్వరలో కోలుకుంటుంది అని చెప్పి హాస్పిటల్ లో ఒక్క నర్సు కూడ లేకుండా వెళ్లి పోయారు,పాపాయి కి ఉన్నట్టుండి ఒక్కసారిగా పరిస్థితి తీవ్రంగా మారింది, హాస్పిటల్ లొ నర్సు గాని, డాక్టర్ గాని లేకుండా పోయారు, కాలం చెల్లిన మందులు వాడడం వలననే మా పాప చనిపోయిందని చట్టపరంగా హాస్పిటల్, డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పాప కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలిపించారు, ఇప్పటికైనా ప్రజలు నకిలీ డాక్టర్ లు, హాస్పిటల్ ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్యాధికారులు సూచించారు.

# గల్ఫ్ బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

## బాధిత కుటుంబాలకు 5 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహకారం




**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 18 :**గల్ఫ్ బాధితులకు అండగా నిలుస్తామని బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ షిందె ఆనందరావు పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో తిమ్మాపూర్ మరియు కోతల్గాం గ్రామానికి చెందిన మందుల సుధాకర్, సట్ల నర్సయ్య కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, పొట్టకూటి కోసం కుటుంబ సభ్యుల్ని, దేశాన్ని వదిలేసి గల్ఫ్ కి వెళ్లి మృత్యువాత పడిన ఈ రెండు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఐదు లక్షల రూపాయలు చొప్పున అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత ప్రొసీడింగ్స్ బైంసా మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందపటేల్ అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి-జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని, ఎలాంటి సమస్య వచ్చిన అక్కున చేర్చుకునే ప్రభుత్వమని మరొకసారి తెలియజేశారు. బాధిత కుటుంబ సభ్యుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ ఇప్పిస్తామని తెలియజేశారు. ఎన్నారై సెల్, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# కార్పొరేట్ విజన్




ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం శుక్రవారం ఆవిష్కరించిన 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్ నయా-ఉదారవాద విధానాలు మరింత శీఘ్రగతి అమలుకు రోడ్ మ్యాప్. కార్పొరేట్ల అడ్డూఅదుపు లేని దోపిడీకి ఎర్ర తివాచీ. వికసిత భారత్ నిర్మాణం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన 'విజన్-2047'లో భాగంగా రాష్ట్రంలోనూ తీసుకొచ్చామని చంద్రబాబు, కూటమి నేతలు ప్రకటించారు. కేంద్రంలో బిజెపి ప్రతిపాదించిన విజన్‌లో అణువణువూ మతతత్వ-కార్పొరేట్ జమిలి విధానాల కలబోత కాగా అందులో భాగమే తమ 'కల' అంటున్నారు చంద్రబాబు. ప్రజలందరికీ సంపద, ఆరోగ్యం, సంతోషం అందించడమే లక్ష్యమని చెబుతున్నారు. పేదరికం లేని సమాజం, ఉపాధి- ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇత్యాది పది సూత్రాలు తమ విజన్‌కు ప్రాతిపదికగా పేర్కొన్నారు. 2047 నాటికి అందరికీ అక్షరాస్యత, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 42 వేల డాలర్ల తలసరి ఆదాయం, 60 శాతానికి పట్టణ జనాభా, రెండు శాతానికి నిరుద్యోగిత రేటు తగ్గింపు, 85 సంవత్సరాల సగటు ఆయు ప్రమాణం, 450 బిలియన్ డాలర్ల ఎగుమతులు లక్ష్యాలుగా ప్రకటించారు. ఈ 'కలలు' ఆకర్షణీయంగానే కనిపిస్తున్నప్పటికీ వాటి సాధనకు ఎంచుకున్న విధానాలే సదరు కలలను కల్లలు చేస్తాయి.రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పి-4 విధానాన్ని తారకమంత్రంగా జపిస్తోంది. ఇప్పటి వరకు మూడు 'పి' లు%ౌ% పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) వాడుకలో ఉంది. కొత్తగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపిపి)%ౌ% నాలుగు 'పి' ల ఫార్ములా తెర మీదికి తెచ్చారు. అందులో భాగంగానే విజన్ డాక్యుమెంట్ విడుదల వేదికపై నుంచి ఎక్కడ పరిశ్రమ వస్తే అక్కడి రైతులు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చినట్లున్నారు. దానర్థం కార్పొరేట్లు పరిశ్రమలు, ప్రాజెక్టులు పెడతారు. అందుకు కావాల్సిన భూములను రైతులు త్యజించాలన్నమాట. రైతుల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేసే కుట్ర పి-4 సిద్ధాంతం వెనుక దాగుంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోనిటైజేషన్ పైప్‌లైన్ అంది. అడవులను, నదులను, సముద్రాలను, చివరికి జాతీయ రహదారుల, రైల్వే ట్రాక్‌ల వెంబడి భూములను సైతం కార్పొరేట్లకు అప్పగిస్తోంది. చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ అందుకు భిన్నమైంది కాదు. ఆర్థిక హబ్‌లు, హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్, రెండు మెగా పోర్టులు, రీసైక్లింగ్ క్లస్టర్, నౌకా నిర్మాణం, టూరిజం ప్రాజెక్టులు, ఎ.ఐ, డ్రోన్లు.. ఇవన్నీ ప్రైవేట్ కార్పొరేట్ల ప్రాపకం కోసమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాస్తా స్పీడ్ ఆఫ్ బిజినెస్‌గా మారిందీ అందుకే. ఇప్పటికే జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అదానీ ప్రదేశ్‌గా మార్చింది. పోర్టులు, విద్యుత్, సకలం అదానీకి సమర్పించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్న కూటమి తాను కూడా అదే బాటలో పయనిస్తోందనడానికి సెకితో సౌర విద్యుత్ ఒప్పందం కొనసాగింపే ఉదాహరణ. చంద్రబాబు విజన్లు కొత్తవేమీ కావు. 1999 ప్రాంతంలో బ్రిటీష్ మెకెన్సీ కన్సల్టెన్సీ రూపొందించిన 'విజన్ 2020'తో ఊదరగొట్టారు. రాష్ట్ర విభజన అనంతరం 'విజన్ 2029' అన్నారు. ఇప్పుడేమో ఏకంగా రాబోయే 23 ఏళ్లకు 'విజన్-2047' అంటున్నారు. విభజన అనంతరం అవశేష ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా విజన్లు అనడం ప్రజలను మభ్యపెట్టడానికే. వ్యవసాయ రాష్ట్రమైన ఎ.పి.లో వ్యవసాయం సంక్షోభంలో ఉంది. రైతుల, కౌలు రైతుల, వ్యవసాయ కార్మికుల బతుకులు ఆందోళనకరంగా తయారయ్యాయి. వారి ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర రైతుల్లో 93 శాతం మంది రుణగ్రస్తులు. సగటు అప్పు రూ.2.45 లక్షలు. ఈ రెండు అంశాల్లో దేశంలో మనమే టాప్. తలసరి ఆదాయంలో 15వ స్థానంలో ఉన్నాం. నిరుద్యోగం, విద్య, వైద్యం, మహిళా, శిశు మరణాలు, వారి సంక్షేమం, ఈ రంగాలన్నీ కునారిల్లుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం రహదార్లు మట్టి రోడ్లు. గుంతలు లేని తారురోడ్లను లక్ష్యంగా ఎంచుకున్న దుస్థితి. విజన్ అనేది నేల విడిచి సాము చేయకూడదు. విస్తృత స్థాయి చర్చలతో రూపొందాలి. ప్రజల మధ్య అసమానతలు రూపుమాపేది అసలైన దార్శనికత.

# డాలర్ పెత్తనం




అంతర్జాతీయ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ ద్వారా అన్ని దేశాలకూ సౌకర్యంగా ఉండే ఒక చెల్లింపుల విధానాన్ని రూపొందించుకుని ఆ ప్రాతిపదికన వాణిజ్యాన్ని కొనసాగించవచ్చునని ఉదారవాద ఆర్థికవేత్తలు భావిస్తారు. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నం. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల పెత్తనం మీద ఆధారపడి అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పడింది. ఈ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ తిరిగి అదే సామ్రాజ్యవాదానికి దన్నుగా నిలబడుతుంది. ఈ అంతర్జాతీయ వ్యవస్థకు ఇరుసుగా అమెరికన్ డాలర్ ఉంది. అంటే అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో డాలర్ పెత్తనం చెలాయించడం వెనుక పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల దన్ను ఉంది. అదే డాలర్ ఆధిపత్యం తిరిగి ఆ పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల ఆధిపత్యానికి దన్నుగా ఉంటోంది. అంతర్జాతీయ వాణిజ్యంలో పాల్గొనే వివిధ దేశాల మధ్య పరస్పరం జరిగే వాణిజ్యానికి ఈ డాలర్ పెత్తనం ప్రతిబంధకంగా ఉంటోంది. దీనిని ఒక ఉదాహరణతో వివరిస్తాను: 1వ దేశానికి 'క' అనే సరుకు అవసరం అనుకోండి. అది 2వ దేశం తయారు చేస్తోంది. ఈ 2వ దేశానికి 'చ' అనే సరుకు అవసరం అనుకోండి. దానిని 1వ దేశం తయారు చేస్తోంది. అప్పుడు ఈ రెండు దేశాలూ ఆ రెండు సరుకులనూ పరస్పరం మార్పిడి చేసుకోవచ్చు కదా. కాని ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ ప్రకారం అలా మార్పిడి చేసుకోడానికి వీలు లేదు. ఆ రెండు దేశాలవద్దా తమకు కావలసిన సరుకులను కొనుగోలు చేయడానికి సరిపడా డాలర్ నిల్వలు ఉండాలి. అలా లేకపోతే ఆ రెడు దేశాలూ తమ సరుకులను మార్పిడి చేసుకోలేవు. అంతర్జాతీయ వ్యాపారం యావత్తూ డాలర్ కరెన్సీతోనే సాగుతుంది. ఈ నిబంధన గనుక లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చుకోవచ్చు. డాలర్ మీద ఆధారపడడం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేస్తుంది. ఈ విధంగా డాలర్ మీద ఆధారపడడం తగ్గితే అది అమెరికాకు అంగీకారంగా ఉండదు. ప్రపంచం అంతా డాలర్‌ను మారకపు సాధనంగా అంగీకరించడం, డాలర్ రూపంలో నిల్వ ఉంటే అది బంగారపు నిల్వతో సమానం అన్న అభిప్రాయం ప్రబలంగా ఉండడం అనేది అమెరికాకు చాలా పైచేయిని కల్పిస్తుంది. అమెరికా ఇప్పుడు ఎన్నటికీ తరగని ఒక బంగారపు గని మీద దర్జాగా కూర్చుని వుంది. ఇతర దేశాల నుండి తనకు కావలసిన వనరులను అది కొనుగోలు చేయవచ్చు, సంస్థలనే కొనుగోలు చేయవచ్చు, విదేశాలలో ఎంత కావాలంటే అంత పెట్టుబడి పెట్టవచ్చు. తన విదేశీ వ్యాపారంలో లోటు గనుక ఏర్పడితే దానిని పూడ్చుకోడానికి ఎన్ని డాలర్లు కావాలంటే అన్నింటిని ముద్రించుకోవచ్చు. ఇలా అపరిమితమైన కొనుగోలు శక్తిని అంతర్జాతీయ వాణిజ్య రంగంలో కలిగివుండడమే కాదు. ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి వుండేలా చేయడానికి కూడా డాలర్ పెత్తనం తోడ్పడుతుంది. ఆ యా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లోనే భద్రపరచడం జరుగుతుంది. అందుచేత అమెరికా తనకు నచ్చిన దేశానికి కావలసినంత మేరకు డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు. తనకు నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేసి డాలర్ల కొరతనూ సృష్టించవచ్చు. ఇరాన్ నుండి రష్యా వరకూ అనేక దేశాలు ఈ విధంగా శిక్షలు అనుభవిస్తున్నాయి. ఈ విధంగా వివిధ దేశాల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఈ మధ్య కాలంలో మరీ ఎక్కువైంది. దాంతో డాలర్ ప్రమేయం లేని వ్యాపారం కావాలన్న డిమాండ్ ఆ డాలర్ల కొరతను ఎదుర్కొంటున్న దేశాల నుండి పెరుగుతోంది.ప్రస్తుతం దాదాపు మూడో వంతు ప్రపంచ దేశాలు అమెరికా నుండి ఇటువంటి శిక్షలను ఎదుర్కొంటున్నాయి. అయితే ఆ విధంగా శిక్షించడానికి ఐరాస నుండి అమెరికాకు ఎటువంటి అనుమతీ లేదు. దక్షిణాఫ్రికా దేశం జాతి వివక్షతను పాటించిన కాలంలో అంతర్జాతీయ సమాజం ఆదేశాన్ని శిక్షించడానికి ఆమోదం ఇచ్చింది. అటువంటి సందర్భాలేవీ లేకపోయినా అమెరికా తన పెత్తనాన్ని చెలాయిస్తూ తనకు లొంగని దేశాల ఖాతాలను స్తంభింపజేస్తూ వాటిని ఇబ్బందుల పాలు చేస్తోంది. వాటిలో మూడవ ప్రపంచ దేశాలు ఎక్కువగా ఉన్నాయి. అమెరికా కన్నెర్రకు గురైన దేశాలు ఇప్పుడు డాలర్ ప్రమేయం లేని అంతర్జాతీయ వాణిజ్యం కావాలని కోరు కుంటున్నాయి. ఇటీవల కాజన్‌లో జరిగిన 'బ్రిక్స్' దేశాల శిఖరాగ్ర సమావేశంలో ఈ ఆకాంక్ష బలంగా వ్యక్తం అయింది.

తమ పెత్తనం వల్లే ఇటువంటి ఆకాంక్షలు తలెత్తుతున్నాయని అమెరికన్ ప్రభుత్వం సైతం గుర్తించింది. అమెరికన్ ఆర్థిక శాఖ మంత్రి జానెట్ యెల్లెన్ జులైలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ "అమెరికా ఆంక్షలు ఎన్ని ఎక్కువ దేశాల మీద విధిస్తే అన్ని ఎక్కువ దేశాలు అమెరికన్ డాలర్ ప్రమేయం లేని వ్యాపారం కావాలని కోరుకుంటాయి." అన్నారు. తన అడుగులకు మడుగులొత్తేలా ఒత్తిడి చేయడానికి అమెరికా ఆంక్షల బెదిరింపును వాడుకుంటోందని యెల్లెన్ చెప్పకనే చెప్పారు. అలా బెదిరింపులకు బలౌతున్న దేశాల సంఖ్య పెరుగు తున్న సంగతినీ అంగీకరించారు. ఇలా ఏకపక్షంగా ఆంక్షలు విధించడం ద్వారా పెత్తనాన్ని చెలాయించేందుకు పూనుకోవడం వలన పరస్పర విరుద్ధ ఫలితాలు వస్తాయి. ఒకటో, రెండో దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు వాటి ప్రభావమూ గట్టిగా ఉంటుంది, ఆ ఆంక్షలు మొత్తం వ్యవస్థకూ ముప్పు తెచ్చిపెట్టవు. అదే అనేక దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు మొత్తం వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుంది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా పేదరికంలోకి దిగజారి పోతున్న దేశాల సంఖ్య పెరుగుతోంది. అందుచేత ఎదురు తిరిగే దేశాల సంఖ్య రానున్న కాలంలో ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. వాటి మీద ఆంక్షలూ పెరుగుతాయి. అప్పుడు ఈ డాలర్ పెత్తనమే వద్దనే దేశాల సంఖ్యా పెరుగుతుంది. డాలర్‌ను అంతర్జాతీయ మారకపు సాధనంగా ఉపయోగించడం వలన అమెరికా దానిని అడ్డం పెట్టుకుని వివిధ దేశాల మెడలు వంచి వాటిపై తన పెత్తనాన్ని చెలాయించడం వల్లనే ఇలా జరుగుతోంది. అందుచేత డాలర్ మారకపు కరెన్సీగా ఉండడం అనేది అంతర్జాతీయ వాణిజ్యంలో అన్ని దేశాలకూ ప్రయోజనకరంగా ఉంటుందని ఉదారవాద ఆర్థికవేత్తలు చెప్తున్నది ఎంత డొల్ల వాదనో స్పష్టంగా తేలుతోంది.డాలర్ ఈ విధంగా పెత్తనం చెలాయించగలగడానికి ఒక కారణం 1970 దశకంలో అమెరికాకు, చమురు ఉత్పత్తి దేశాలకు నడుమ కుదిరిన ఒప్పందం. ఆ ఒప్పందాన్ని సౌదీ అరేబియా మధ్యవర్తిత్వంతో కుదుర్చుకున్నారు. దాని ప్రకారం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలను డాలర్లలో నిర్ణయిస్తారు. ఆ డాలర్లలోనే ఆ చమురు వ్యాపారం సాగుతుంది. చమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలర్ ప్రాధాన్యత ఒక్కసారి పెరిగింది. ముడి చమురుకు ఇటువంటి ప్రాధాన్యత ఉంది కనుకనే ఇటీవల పశ్చిమ దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాక వాటి నుండి తట్టుకోడానికి రష్యా తన ముడిచమురు కొనుగోలు చేసేవారు రూబుళ్ళలోనే చెల్లింపులు చేయాలని నిబంధన విధించింది. అయితే, 1970 దశకంలో కుదిరిన ఆ ఒప్పందం ఒక్కటే డాలర్ ఆధిపత్యం నేటికీ కొనసాగడానికి కారణం కాబోదు.

డాలర్ ప్రమేయం లేకుండా అంతర్జాతీయ వ్యాపారం జరగాలన్న భావననే జానెట్ యెల్లెన్ మొదట్లో తేలికగా కొట్టిపారేశారు. కాని ఇప్పుడు ఆమె ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవలసి వస్తోంది. ఇప్పుడు ట్రంప్ డాలర్ పెత్తనాన్ని కాదనుకుంటున్న దేశాలను బెదిరించడానికి పూనుకుంటున్నాడు. అమెరికాకు ఆ దేశాలు ఎగుమతి చేసే సరుకులపై సుంకాన్ని 100 శాతం పెంచుతానంటూ రంకెలు వేస్తున్నాడు. అంటే డాలర్ పెత్తనం ఎలాగైనా కొనసాగడానికి అమెరికన్ సామ్రాజ్యవాదం తన శక్తిని వినియోగిస్తోందన్న మాట.ఇటువంటి బెదిరింపుల ప్రభావం బలంగానే ఉంటుంది. ఎందుకంటే డాలర్ ప్రమేయం లేకుండా వ్యాపారం చేసుకోవడం అనేది ఒక్క పట్టున సాధ్యపడేది కాదు. ఈలోపున అమెరికాకు ఆ దేశాలు చేసే ఎగుమతులు కుదించుకుపోతే అప్పుడు ఆ దేశాల దగ్గరుండే డాలర్ నిల్వలు మరీ వేగంగా హరించుకుపోతాయి. అప్పుడు ఆ దేశాలు మరింతగా ఇబ్బందుల పాలౌతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవి డాలర్ ప్రమేయం లేని వ్యాపారం ద్వారా పొందవచ్చు. కాని ఇప్పటికే ఆ దేశాలు ఐ.ఎం.ఎఫ్ లేదా ప్రపంచబ్యాంక్ దగ్గర రుణాలు పొందివుంటే ఆ రుణాలకు చెల్లించవలసిన వాయిదాలు డాలర్ల రూపంలోనే చెల్లించాలి. ఆ డాలర్ల నిల్వలు హరించుకుపోతే అప్పుడు ఆ దేశాలు రుణ ఎగవేతదారులుగా నిలబడవలసి వస్తుంది. దాని వలన కొత్త షరతులను భరించవలసి వస్తుంది. అందుచేత ట్రంప్ ప్రకటిస్తున్న హెచ్చరికలను సీరియస్‌గానే తీసుకోవాలి. ఉదారవాద ఆర్థిక వేత్తలు ఎంతో సౌమ్యంగా చిత్రించే సామ్రాజ్య వాదపు ఆధిపత్య రూపం కాస్తా ఇప్పుడీ ట్రంప్ బెదిరింపులతో పూర్తిగా బైటపడి పోయింది!

అయితే ఈ బెదిరింపులను ఎదుర్కొనే దేశాలు డాలర్ పెత్తనం నుండి బైటపడవలసిన అవసరాన్ని మరింతగా గుర్తించడానికే ఈ బెదిరింపులు తోడ్పడతాయి. డాలర్-రహిత అంతర్జాతీయ వ్యాపారం పుంజుకోడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. ఈ సంగతి కజన్ శిఖరాగ్ర సమావేశానికీ తెలుసు. ట్రంప్ బెదిరించగానే భారత దేశంతో సహా పలు దేశాలు తమకు ఈ డాలర్-రహిత వాణిజ్యం పట్ల ఆసక్తి లేదంటూ ప్రకటించాయి. అమెరికా దృష్టిలో బుద్ధిమంతులని పించుకోడానికి ఈ ప్రకటనలు ఉపయోగ పడవచ్చు. కాని అమెరికా పెత్తనానికి సవాలు తీవ్రంగానే ఎదరవుతోందన్నది మాత్రం వాస్తవం. తమ దేశాల ఆధిపత్యానికి సవాలు తీవ్రంగా ఎదురవుతోందన్న వాస్తవాన్ని గుర్తించిన పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల ప్రభుత్వాలే కాకుండా ఆ దేశాల్లోని సోషల్ డెమాక్రటిక్ పార్టీలు సైతం ఉక్రెయిన్ విషయంలో గాని, గాజా విషయంలో గాని మరింత ఐక్యంగా వ్యవహరిస్తున్నాయి.

సామ్రాజ్యవాదానికి ఎదురౌతున్న సవాలులో డాలర్-రహిత అంతర్జాతీయ వ్యాపారం అనే డిమాండ్ కూడా ఒక భాగమే. అయితే డాలర్‌కు ప్రత్యామ్నాయంగా ఏ విధమైన అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పరచాలన్న విషయం మీద ఇంకా బ్రిక్స్ దేశాల నడుమ ఒక స్పష్టత రాలేదు. ఇలా ఏర్పడే ఆ ప్రత్యామ్నాయ వ్యవస్థ డాలర్‌కు బదులు మరొక దేశపు కరెన్సీకి ఆధిపత్యాన్ని కట్టబెట్టేదిగా మాత్రం ఉండకూడదు.అలా జరగాలంటే ఇప్పుడు ఏ సూత్రాల ప్రాతిపదికపై అంతర్జాతీయ వాణిజ్యం సాగు తోందో ఆ సూత్రాలే, ఆ నియమాలే మారిపోవాలి. అంతే కాదు. అంతర్జాతీయ వాణిజ్యంలో వాణిజ్య లోటు పెరుగుతున్న దేశాల మీద ఆ లోటును భర్తీ చేసే భారాన్ని మోపే పద్ధతి కూడా మారాలి. బ్రెట్టన్‌వుడ్ వ్యవస్థ పర్యవసానం ఇది. నిజానికి సర్దుబాటు జరగాలంటే అది మిగులు ఉన్న దేశాల వైపు నుంచి మొదలు కావాలి.

# వలస కూలీల నాట్లు-ఊళ్లో కూలీల అగచాట్లు



ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురవడంతో రాష్ట్రంలో ప్రాంతాలను బట్టి, వాతావరణాన్ని బట్టి సకాలంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, కర్నూలు, ప్రకాశం ప్రాంతాలలో జులై, ఆగష్టు మాసాలలో, దక్షిణ ప్రాంతాలైన నెల్లూరు, చిత్తూరు, కడపలలో లేట్ ఖరీఫ్ అక్టోబర్, నవంబర్ నెలలో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో ముమ్మరంగా వ్యవసాయ పనులు జరుగుతున్నాయి. ప్రధానమైన పంట వరి. అలాగే మెట్ట ప్రాంతాలలో వివిధ రకాలైన పంటలు కూడా సాగవుతున్నాయి.

గ్రామాల్లో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నా స్థానిక వ్యవసాయ కూలీలకు మాత్రం పనులు దొరకడం లేదు. సంవత్సరం మొత్తం మీద 30 రోజుల కూడా కూలీ పనులు వుండటం లేదు. కారణం ముఖ్యంగా వ్యవసాయంలో యంత్రాలు రావడం. పంటల సాగులో మార్పులు రావడం (ఉదా: డ్రమ్ సీడింగ్ చల్లటం లాంటి పనులు). ప్రస్తుతం 'వలస కూలీలు' మరో ముఖ్య కారణం. బయట రాష్ట్రాల నుండి (బెంగాల్, బీహార్) కూలీలు రావడంతో స్థానిక కూలీలకు పనులు దొరకడం లేదు. కూలీలు గ్రామాల్లో పనులు లేకపోవడంతో పట్టణ ప్రాంతాలకు వ్యవసాయేతర పనులకు వెళుతున్నారు. ప్రధానంగా ఇటుకబట్టీ పనులు, భవన నిర్మాణ పనులు, హొటళ్ళలో క్లీనింగ్ పనులకు, అలాగే పట్టణాల్లో ఇళ్ళలో పాచి పనులకు (మహిళలు) వెళుతున్నారు. ఒక వేళ కూలి దొరికినా కనీస వేతనం వచ్చే పరిస్థితి లేదు. నారువేతలు మొత్తం కాంట్రాక్ట్ పద్ధతిలో ఎక్కువ శ్రమను ధారపోయాల్సిన పరిస్థితి వస్తున్నది. ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఒళ్ళు హూనం అయ్యేలా పనిచేస్తే కేవలం రూ.500, రూ.600 వచ్చే పరిస్థితి. ఇది ఊళ్ళో కూలీల పరిస్థితి.

### వలస కూలీల పరిస్థితి

ఎక్కడో వేల కిలో మీటర్ల దూరం నుండి ప్రధానంగా బీహార్, బెంగాల్ ప్రాంతాల నుండి పేదలు పొట్ట చేత పట్టుకొని మహిళలను, పసిబిడ్డలను తీసుకొని ఇక్కడి గ్రామాలకు వస్తున్నారు. మధ్యవర్తులు, డీలర్లు చూపిన పశువుల కొట్టాలు, పాడుబడిన ఇళ్లు, బస్ షెల్టర్లు, మొండి గోడల మధ్య ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని మురికి కూపాలలో, పురుగు, పుట్ర లెక్క చేయకుండా బిక్కు బిక్కుమంటూ దుర్భరంగా జీవిస్తూ కాయకష్టం చేస్తున్నారు. వీళ్ళు కూడా కాంట్రాక్టు పద్ధతులలోనే నాట్లు వేస్తున్నారు. ఒక ఎకరా నారు పెరికి నారు మోసుకొని నాట్లు వేస్తే మధ్యవర్తి రైతు దగ్గర రూ.4500 నుండి రూ.4600 తీసుకుంటారు. డిమాండ్ ఎక్కువైతే రూ.5000 వరకు తీసుకొని వీరికి మాత్రం కేవలం రూ.3200, రూ.3500 మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన డబ్బులు వసతుల పేరు మీద (గ్యాస్, బియ్యం, గోధుమ పిండి, కూరగాయలు, ఆటో ట్రాన్స్‌పోర్టు) మధ్యవర్తులు, డీలర్లు కాజేస్తున్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే ఈ లేట్ ఖరీఫ్‌లో 9 లక్షల ఎకరాల వరి సాగు జరుగుతుంది. స్థానిక కూలీలు 2 లక్షల ఎకరాల వరకు నాట్లు వేస్తున్నారు. మిగిలిన పొలమంతా కూడా రైతాంగం బెంగాల్ కూలీల చేతనే నాట్లు వేయిస్తున్నారు. వీళ్ళ చేత నాట్లు వేయించుకుంటే రైతుకు ఎటువంటి కష్టం లేకుండా ఇబ్బందులు లేకుండా శనగలు తిని, చెయ్యి కడుక్కున్నట్లుగా అన్ని పనులు కూలీలే చూసుకుంటారు (నారు పీకడం, నారు మోసుకోవడం, సాళ్లు తీయడం లాంటి పనులు). రైతులు కూడా వ్యవసాయానికి నారుమళ్లు సిద్ధం చేసే సమయంలోనే బెంగాల్ కూలీలను దృష్టిలో పెట్టుకొని నార్లు పోసుకుంటున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం సుమారు 50 వేల మంది వరకు బెంగాల్ కూలీలు వున్నారంటే పరిస్థితి ఏ స్థితిలో వుందో ఒకసారి ఆలోచించాలి. వ్యవసాయ సీజన్ మధ్యలో వచ్చినా ఇప్పటికి కూడా నెల్లూరు, కావలి, గూడూరు రైల్వే స్టేషన్లలో వలస కూలీలు దిగుతూనే వున్నారు. ప్లాట్‌ఫారమ్‌ల మీద మూటలతో పనికి పిలిచే వారి కోసం స్టేషన్లలో పడిగాపులు కాస్తున్నారు. రాష్ట్రం కాని రాష్ట్రం, జిల్లా కాని జిల్లా, ఊరు కాని ఊరు వచ్చిన కూలీలకు, మరీ ముఖ్యంగా మహిళలకు రక్షణ లేదు. వాళ్ళ అవసరాలకు చాటు మాటు లేదు. అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొన్ని చోట్ల పసిపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆదుకునే దిక్కు లేదు. ఈ మధ్యనే నెల్లూరు జిల్లాలో కూలీలు వెళుతున్న ఆటోలు, ట్రాక్టర్లు బోల్తా పడి ఇద్దరు వలస కూలీలు చనిపోయిన పరిస్థితి. మరికొంత మందికి తీవ్రగాయాలై నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో, మరికొంతమంది ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వారికి అండగా నిలిచి, చనిపోయిన కూలీలకు రైతుల చేత నష్టపరిహారం కట్టించి, వారి శవాలను వారి స్వగ్రామాలకు పంపించడానికి ప్రయత్నం చేసింది. అలాగే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరింది. ఇంకా అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. ఇలాంటి పరిస్థితులలో వలస కార్మికులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఇన్ని కష్టాలు పడి చేసిన శ్రమకు తగిన ఫలితం దక్కుతుందా అంటే అదీ లేదు. ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పని చేస్తే వచ్చిన కూలి డబ్బులు కూడా వీళ్ళకు పూర్తిగా దక్కే పరిస్థితి లేదు.

### వ్యవసాయ కార్మికుల పట్ల ప్రభుత్వాల చిన్నచూపు

దేశానికి అన్నం పెడుతున్న రైతాంగానికి వ్యవసాయ కార్మికులకు పాలకులు మొండి చేయి చూపిస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర చట్టం చేస్తానని చెప్పిన ప్రధానమంత్రి మాట తప్పి మోసం చేస్తున్నారు. అదే విధంగా వ్యవసాయాన్నే నమ్ముకున్న వ్యవసాయ కూలీలకు 6 గంటలు పని చేస్తే నారువేతల్లో జోన్ల ప్రకారం (మొదటి జోన్‌లో 443 రూపాయలు, రెండవ జోన్‌లో 438 రూపాయలు) కనీస వేతనం ఇవ్వాలని కేంద్ర కార్మిక శాఖ చట్టం చేసి చెబుతున్నా%ౌ% ఇక్కడ కూలీలకు మాత్రం రూ.200 మించి ఎక్కడా రావడం లేదు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కార్మికశాఖ జీవో విడుదల చేసినా%ౌ%జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు ఎక్కడా ఆ జీవోని కూలీలకు, రైతులకు తెలియజేసి కూలీలకు జీవో ప్రకారం వచ్చే విధంగా చర్యలు చేపట్టడం లేదు. గ్రామాలలో వ్యవసాయ పనులు లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కార్మికుల కోసం 2005లో వామపక్షాలు పోరాడి తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వం నిధులు తగ్గించడమేగాక, వాటిని కూడా విడుదల చేయకుండా నిర్వీర్యం చేసే కుట్ర పన్నింది. ఈ చట్టం సక్రమంగా గ్రామాలలో అమలు జరిగితే కూలీల వలసలు తగ్గి, వారి జీవన స్థితి మెరుగుపడుతుంది. కానీ ఆ దిశగా ప్రభుత్వాలు చేయడం లేదు. మరోవైపు పేదలకు విద్య, వైద్యం, నిలువ నీడ కూడా లేని పరిస్థితి గ్రామాల్లో ఉంది. రైతులకు మద్దతు ధరకు చట్టం, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం రూపొందించాలి. దాన్ని సక్రమంగా అమలు చేయాలి. అందుకు గ్రామీణ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి.